# యువత కొరకు కొవిడ్-19 వ్యాక్సిన్‌లు
## యువతకు సేవలందించే కమ్యూనిటీ ఆధారిత సంస్థల కొరకు సమ్మతిని అర్థం చేసుకోవడం

Vaccinate WA
CovidVaccineWA.org

**కొవిడ్-19 వ్యాక్సిన్‌లు ఇప్పుడు 5 నుంచి 17 సంవత్సరాల వయస్సు ఉన్న యువతకు లభ్యమవుతోంది.** వాషింగ్టన్ స్టేట్ చట్టం కింద అనేక రకాలైన సమ్మతి చట్టబద్ధమైనప్పటికీ, యువతకు వ్యాక్సిన్‌లు ఇవ్వడానికి చాలామంది వ్యాక్సిన్ ప్రొవైడర్‌లకు తల్లిదండ్రులు/సంరక్షకుడి సమ్మతి అవసరం. ఇది రాష్ట్ర చట్టం కింద అనుమతించే సమ్మతి రకాలను మరియు కొవిడ్-19కు విరుద్ధంగా వ్యాక్సిన్ పొందడానికి యువత (ముఖ్యంగా వసతి లేని యువత)కు మీ సంస్థ ఏవిధంగా సహాయపడుతుందని ఇది డాక్యుమెంట్ చేస్తుంది.

### యువత కొరకు సమ్మతిని ఇవ్వగల వయోజనులు:



- తల్లిదండ్రులు
- సంరక్షకుడు లేదా చట్టపరమైన కస్టోడియన్
- ఇంటి వెలుపల ప్లేస్‌మెంట్‌లో బిడ్డకు వైద్య సంరక్షణకు సమ్మతించడానికి కోర్టు అధికారం ఇచ్చిన పెంపుడు తల్లిదండ్రులు లేదా ఇతర వ్యక్తి (ఛాప్టర్ 13.32A లేదా 13.34 RCW)
- వారి ఆరోగ్య సంరక్షణ నిర్ణయాలు తీసుకోవడానికి సంతకం ద్వారా అధికారం పొందిన వ్యక్తి
- వారి ఆరోగ్య సంరక్షణకు బాధ్యత వహించే బంధువు
- స్కూలు నర్సు, కౌన్సిలర్, లేదా హోమ్‌లెస్ లయజన్ (ఫెడరల్ McKinney-Vento Homeless Education Actకింద నిరాశ్రయులుగా నిర్వచించిన యువత కొరకు)*

### యువత దిగువ సందర్భాల్లో తమకు తాము సమ్మతిని ఇవ్వవచ్చు:



- **వారు చట్టబద్ధంగా విముక్తి పొందారు.** వారు 16 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉన్నారు, వారి తల్లిదండ్రుల నుండి విముక్తి కొరకు వారు దాఖలు చేశారు మరియు మంజూరు చేయబడింది.
- **వారు చట్టబద్ధంగా విముక్తి పొందిన లేదా వయోజనుడిని వివాహం చేసుకున్నారు.**
- **వారు** Mature Minor Doctrine (మెచ్యూర్ మైనర్ డాక్టరేన్) **కింద మెచ్యూర్ మైనర్‌అని ప్రొవైడర్ నిర్ధారించారు.****

### *McKinney-Vento ఉపయోగించి సమ్మతిపై మరింత సమాచారం:

నిరాశ్రయుడైన యువత లేదా తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి భౌతిక కస్టడీలో లేని యువ వయోజనుడు (ఫెడరల్ McKinney-Vento homeless education act కింద నిర్వచించినట్లుగా– ఇంగ్లీష్ మాత్రమే) కొరకు వ్యాక్సినేషన్‌ల కొరకు సమ్మతిని అందించడానికి, స్టేట్ చట్టం కింద, స్కూలు నర్సులు, స్కూలు కౌన్సిలర్‌లు, మరియు హోమ్‌లెస్ స్టూడెంట్ లయజన్‌లకు అధికారం ఇవ్వబడుతుంది.

**రిసోర్స్ లింక్:** National Center for Homeless Education, *నిరాశ్రయతను అనుభవిస్తున్న తోడు లేని విద్యార్థుల విద్యకు మద్దతు ఇస్తుంది,* https://nche.ed.gov/wp-content/uploads/2018/10/youth.pdf - ఇంగ్లీష్ మాత్రమే

### **Mature Minor Doctrine పై మరింత సమాచారం కొరకు:

కొంతమంది ప్రొవైడర్లు మైనర్‌లు వైద్య ప్రక్రియ పర్యవసానాలను అర్థం చేసుకోవడానికి లేదా ప్రశంసించడానికి సామర్థ్యం ఉన్నట్లయితే "Mature Minor Doctrine" కింద చెల్లుబాటు అయ్యే సమ్మతి ఇవ్వడానికి అనుమతిస్తుంది.

రోగి పరిణతి చెందిన మైనర్ కాదా అని నిర్ధారించడానికి, ప్రొవైడర్‌లు మైనర్ వయస్సు, తెలివితేటలు, పరిపక్వత, శిక్షణ, అనుభవం, ఆర్థిక స్వాతంత్ర్యం లేదా దాని లోపం, వయోజనుడిగా సాధారణ ప్రవర్తన మరియు తల్లిదండ్రుల నియంత్రణ నుంచి స్వేచ్ఛను మదింపు చేస్తారు.

## ప్రొవైడర్‌లు విభిన్న రీతుల్లో సమ్మతిని ఆమోదిస్తారు.

- మౌఖిక సమ్మతి (ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా)
- రాతపూర్వక సమ్మతి (ఒక ఫారం)
- కొంతమందికి రాతపూర్వకంగా మరియు మౌఖిక సమ్మతి రెండూ కావాలి.
- వారికి సమ్మతిని అందించే వయోజనుడి నుంచి వ్యక్తిగతంగా సమ్మతి.

## యువత వ్యాక్సిన్ పొందడానికి ఏవిధంగా సాయపడాలి

- ☐ **Vaccine Locator (వ్యాక్సిన్ లొకేటర్) (https://vaccinelocator.doh.wa.gov/?language=te) మీద ఫిల్టరింగ్ ఆప్షన్‌లను ఉపయోగించండి లేదా ప్రొవైడర్ ఎలాంటి రకం సమ్మతిని ఆమోదిస్తారనేది చూడటానికి ప్రొవైడర్‌కు కాల్ చేయండి.** Vaccine Locator పై యూత్ ఫ్రెండ్లీ ఫిల్టరింగ్ ఆప్షన్‌లు, యువత అందించే సమ్మతి రకాన్ని తీసుకునే ప్రదేశాన్ని కనుగొనడానికి మీకు మరియు యువతకు సాయపడతారు. అపాయింట్‌మెంట్‌కు సిద్ధం కావడానికి దిగువ ఇవ్వబడ్డ "వారు అందించాల్సిన అవసరం ఉన్న సమ్మతి రకాల కొరకు వారు సిద్ధం కావడానికి సాయపడటం" చిట్కాలను చూడండి
- ☐ **వాక్ ఇన్‌లు లేదా అపాయింట్‌మెంట్ తీసుకోవడానికి కాల్ చేసే వ్యాక్సిన్ లొకేషన్‌ల కొరకు చూడండి.** ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకోవడానికి చాలామంది ప్రొవైడర్‌లు తల్లిదండ్రులు లేదా సంరక్షకుడు సమ్మతి కావాలని కోరతారు.
- ☐ **వ్యాక్సిన్ అపాయింట్‌మెంట్‌లకు వెళ్లిరావడానికి రవాణా ఆఫర్ చేయడం.** ఒకవేళ మీరు రవాణా అందించనట్లయితే, మీ స్థానిక ఆరోగ్య పరిధిని లేదా Department of Health (DOH, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్) యొక్క కొవిడ్-19 వ్యాక్సిన్: రవాణా వనరులు ని చెక్ చేయండి – ఇంగ్లిష్ మాత్రమే. (లింక్: https://www.doh.wa.gov/Portals/1/Documents/1600/coronavirus/820-151-COVID19VaccineTransportationResources.pdf)
- ☐ **సమ్మతి కొరకు స్కూల్స్‌తో అనుసంధానం కావడం.** మీరు McKinney-Vento ప్రమాణాలకు సరిపోయే యువతతో వ్యవహరిస్తున్నట్లయితే (మరింత సమాచారం కొరకు ముందువైపు చూడండి), సమ్మతి అందించడం కొరకు స్కూలు నర్సు, స్కూలు కౌన్సిలర్ లేదా నిరాశ్రయులైన విద్యార్థి అనుసంధానంతో మీరు పనిచేయవచ్చు. కొంతమంది ప్రొవైడర్‌లకు వ్యాక్సినేషన్ కొరకు పెద్దవారు ఉండాల్సిన అవసరం ఉంటుంది. వారి అపాయింట్‌మెంట్ సమయంలో విద్యార్థితోపాటుగా ఎవరు ఉండగలరు అని నిర్ణయించడానికి ముందుగా స్కూలు సిబ్బందితో ధృవీకరించుకోండి లేదా సమన్వయం నెరపండి.
- ☐ **మీ స్వంత మొబైల్ వ్యాక్సిన్ ఈవెంట్‌ని హోస్ట్ చేయండి లేదా యువతను ప్రస్తుతం ఉన్న క్లినిక్‌కి డైరెక్ట్ చేయడం.**
  - ☐ మీ స్వంత ఈవెంట్‌ని హోస్ట్ చేయడంపై మరింత సమాచారం కొరకు, కమ్యూనిటీ నేతృత్వంలోని వ్యాక్సినేషన్ చర్యలకు మద్దతు ఇవ్వడానికి COVID-19 Vaccine Resource Guide (కొవిడ్-19 వ్యాక్సిన్ రిసోర్స్ గైడ్) చూడండి స్పానిష్ (PDF) (ఇంగ్లిష్ లింక్: https://www.doh.wa.gov/Portals/1/Documents/1600/coronavirus/VACCSSupportCommunity-ledVaccinationEfforts.pdf) (స్పానిష్ లింక్: https://VACCSSupportCommunity-ledVaccinationEfforts-Spanish.pdfwww.doh.wa.gov/Portals/1/Documents/1600/coronavirus/)
  - ☐ ఒక Care-A-Van ఈవెంట్ అభ్యర్థించడం – ఇంగ్లిష్ మాత్రమే. WA State Department of Health Care-A-Van (doh.wa.gov/CareAVan) మీకు వ్యాక్సిన్‌లను తీసుకొని రాగలదు. అర్హత కలిగిన ఫండింగ్ ఆర్గనైజేషన్‌ల కొరకు ఫండింగ్ లభ్యమవుతుంది. Care-A-Van పరిణితి చెందిన మైనర్‌లతో సహా, డాక్యుమెంట్ ముందువైపున పేర్కొన్న సమ్మతి యొక్క అన్ని రూపాలను ఆమోదిస్తుంది.
- ☐ **యువత వారు ఇవాల్సిన అవసరం ఉన్న సమ్మతి రకం కొరకు సిద్ధం కావడానికి సాయపడటం:**
  - ☐ యువత అపాయింట్‌మెంట్ సమయంలో ఎవరైనా పెద్దవారు ఉండాల్సిన అవసరం ఉంటే, వారితో సమన్వయం నెరపండి.
  - ☐ ప్రొవైడర్ రాతపూర్వక సమ్మతిని ఆమోదిస్తే, ఫారాన్ని ప్రింట్ చేసి, సంతకాన్ని పొందేందుకు యువతకు సాయపడండి.
  - ☐ వారు విముక్తి పొందిన మైనర్ లేదా విముక్తి పొందిన మైనర్ లేదా వయోజనుడిని మైనర్‌ని వివాహం చేసుకుంటే, తగిన డాక్యుమెంట్‌లను సేకరించడంలో వారికి సాయపడండి.
  - ☐ మైక్ కిన్నీ-వెంటో ఉపయోగించి సమ్మతిని పొందుతుననట్లయితే, సమాచారాంతర సమ్మతి చట్టం యొక్క కాపీని తీసుకొని రండి: Revised Code of Washington (RCW, వాషింగ్టన్ యొక్క సవరించిన కోడ్) 7.70.065 - ఇంగ్లిష్ మాత్రమే మరియు స్కూల్స్‌కు మాత్రమే నిర్దిష్టమైన భాగాన్ని హైలైట్ చేయండి. (లాకు లింక్: https://app.leg.wa.gov/RCW/default.aspx?cite=7.70.065)
  - ☐ వారు మెచ్యూర్ మైనర్ డాక్ట్రైన్ ద్వారా సమ్మతిని కోరుకుంటే, వారి తల్లిదండ్రుల నుంచి వారు స్వతంత్రులు అని చూపించే సరైన డాక్యుమెంటేషన్ మరియు సమాచారం కొరకు వారికి సాయపడండి. ఇది ప్రొవైడర్‌లు అందరికి అవసరం లేదు, అయితే సాయపడవచ్చు. కొంతమంది ప్రొవైడర్‌లు ఆన్‌సైట్‌లో మెచ్యూర్ మైనర్ నిర్ధారణ చేయరు, అయితే ఇంతకు ముందు ప్రొవైడర్‌ల నుంచి మెచ్యూర్ మైనర్ నిర్ధారణలను ఆమోదిస్తారు.

Washington State Department of Health

DOH 825-017 December 2021 Telugu

ఈ డాక్యుమెంట్‌ని వేరే ఫార్మెట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టంగా ఉండే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి